www.aksharadarbar.com

మంగళవారం 07, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :80 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

కడియం శ్రీహరి మేక వన్నె పులి

- ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి
- దమ్ముంటే నేనెక్కడ కబ్జా చేశానో నిరూపించాలి
- బీఆర్ఎస్ లో కొండాకు టికెట్ రాకుండా చేసింది కడియం
- దళిత దొరగా శ్రీహరికి నామకరణం
- బీజేపీని గెలిపించేందుకు ప్రజలు డిసైడ్
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

04

హనుమకొండ బీజేపీ తొలి లోకసభ సభ్యుడు చందుపట్ల జంగారెడ్డి

- రంగంలోకి బలమైన అభ్యర్థిని దింపిన కమలం సేన
- వరంగల్ సీటుపై అగ్రనాయకత్వం స్పెషల్ ఫోకస్
- నేడు ప్రధాని మోడీ బహిరంగ సభ
- వరంగల్ ఎంపీ సీటును తమ ఖాతాలో వేసుకోవడమే పార్టీ లక్ష్యం
- వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్న కాషాయ దళం
- కమలం వికసిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు



40ఏళ్ల కిందటి ఫలితం కోసం బీజేపీ కృషి

పునరావృతం అయ్యేనా..!

02

మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌తో చందుపట్ల జంగారెడ్డి (ఫైల్)

భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానంపై ప్రత్యేక గురి పెట్టింది. 40ఏళ్ల కిందట అప్పటి హనుమకొండ లోకసభ స్థానం నుంచి బీజేపీ గెలిచి రికార్డు సృష్టించింది. ఆ రికార్డును తిరగరాయడానికి ఈ దఫా ఎన్నికల్లో కమల సైన్యం వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందు నుంచే వరంగల్ సీటుపై పార్టీ అగ్రనాయకత్వం 'స్పెషల్ ఫోకస్' పెట్టింది. అందులో భాగంగానే బలమైన అభ్యర్థి కోసం వేట కొనసాగించింది. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆరూరి రమేశ్ సరైన అభ్యర్థి అని భావించి బీజేపీలోకి ఆహ్వానించి మరీ టికెట్ ఇచ్చారు. గ్రామగ్రామ కమలం వికసించడానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని హైకమాండ్ హుకుం జారీ చేసింది. క్షేత్రస్థాయిలో కాషాయ దళం దూసుకుపోతుండటంతో బీజేపీ అభ్యర్థి గెలుపుపై ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలోనూ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. అరూరి రమేశ్ గెలుపు అవకాశాలపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ..

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

బీఆర్ఎస్, బీజేపీ

వరంగల్ ఏం చేయలేదు?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వర్షంలోనూ కొనసాగిన సీఎం పర్యటన



వర్షంలోనూ వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగింది. ఈదురుగాలులు, వర్షం కారణంగా జరగాల్సిన సమయం కన్నా ఆలస్యంగా సీఎం పర్యటన జరిగింది. ముందుగా హనుమకొండ చౌరస్తాలో ఆయన ప్రసంగించారు. అనంతరం వరంగల్ పోచమ్మమైదాన్ వెళ్లి అక్కడ మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో బీజేపీ, బీఆర్ఎస్ ను తీవ్రంగా విమర్శించారు. పదేళ్లు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి వరంగల్ కు ఏం చేసిందని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కేఆర్.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి, సీఎం సలహాదారుడు వేం నరేందర్, వరంగల్ ఎంపీ అభ్యర్థిని కడియం కవిత, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, ఖుస్రుపాషా తదితరులు పాల్గొన్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

నేడు ప్రధాని మోడీ రాక

లక్ష్మీపురం వద్ద బహిరంగ సభ

ఏర్పాట్లు పరిశీలించిన అరూరి రమేశ్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పునరావృతమయ్యేనా..!

40ఏళ్ల కిందటి ఫలితం కోసం బీజేపీ కృషి

- రంగంలోకి బలమైన అభ్యర్థిని దింపిన కమలం సేన
- వరంగల్ సీటుపై అగ్రనాయకత్వం స్పెషల్ ఫోకస్
- నేడు ప్రధాని మోడీ బహిరంగ సభ
- వరంగల్ ఎంపీ సీటును తమ ఖాతాలో వేసుకోవడమే పార్టీ లక్ష్యం
- వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్న కాషాయ దళం
- కమలం వికసిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానంపై ప్రత్యేక గురి పెట్టింది. 40ఏళ్ల కిందట అప్పటి హనుమకొండ లోకసభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి గెలిచి రికార్డు సృష్టించింది. ఆ రికార్డును తిరగరాయడానికి ఈ దఫా ఎన్నికల్లో కమల సైన్యం వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది.

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందు నుంచే వరంగల్ సీటుపై పార్టీ అగ్రనాయకత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే బలమైన అభ్యర్థి కోసం వేట కొనసాగించింది. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆరూరి రమేష్ సరైన అభ్యర్థి అని భావించి బీజేపీలోకి ఆహ్వానించి మరీ టికెట్ ఇచ్చారు. గ్రామగ్రామ కమలం వికసించడానికి ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని హైకమాండ్ హుకుం జారీ చేసింది. క్షేత్రస్థాయిలో కాషాయదళం దూసుకుపోతుండటంతో బీజేపీ అభ్యర్థి గెలుపుపై ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలోనూ ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. ఆరూరి రమేష్ గెలుపు అవకాశాలపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరి

ప్రధాని మోడీ సైతం ప్రచారానికి

ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ విజయం కోసం ప్రచారం నిర్వహించడానికి బుధవారం నగరానికి వస్తున్నారు. మోడీ వంటి అతి పెద్ద నేతలు వరంగల్ స్థానాన్ని గెలవడానికి వస్తున్నారంటే ఈ సీటును పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. నగర శివారు తిమ్మాపూర్ లో నిర్వహించే మోడీ బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు మొదలుపెట్టారు. మోడీ పర్యటన తర్వాత పార్టీ వర్గాల్లో మరింత జోష్ రానుంది. కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి మోడీ ప్రచారం దోహదపడుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి బీజేపీ శ్రేణులు ఇక్కడ ప్రచారం నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు ఈ ప్రాంతంలో బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు కార్యకర్తలు తీసుకెళ్తున్నారు. గడప గడపకు మోడీ చరిష్మాను, ఆయన ప్రవేశపెట్టిన స్కీంలను ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ప్రతీ బూత్ స్థాయిలోనూ ఉన్న బీజేపీ మూలాలను కదిలిస్తున్నారు.

పీఎం మోడీతో జంగారెడ్డి సమావేశం(ఫైల్)

మూలాలను కదిలిస్తున్న అగ్రనాయకత్వం

1984లోనే ఈ ప్రాంతంలో కాషాయ జెండా ఎగురవేసాము, బీజేపీ గాలి వీస్తున్నది, మోడీ చరిష్మా చెప్పక్కర్లేదు.. ఈ సమయంలో వరంగల్ స్థానం ఎందుకు గెలవదోనని ఛాలెంజ్ గా తీసుకున్న పార్టీ అగ్రనాయకత్వం పనిచేస్తున్నది. 40ఏళ్ళ కింద ఏర్పడిన మూలాలను కదలిస్తున్నారు. వారిలో ఉత్తేజాన్ని నింపుతున్నారు. మోడీ సత్తాను వివరిస్తూ వారిలో మరింత చైతన్యాన్ని నింపుతున్నారు. కచ్చితంగా వరంగల్ పార్లమెంటు స్థానం కైవసం చేసుకోవడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. పార్టీలో అంతర్గత విభేదాలు లేకుండా చూసుకోవడంలో మిగితా పార్టీలతో పోలిస్తే టాప్ ప్లేస్ లో ఉంది. వరంగల్ మేయర్ బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ రాజశ్వర్ రావు గెలుపొందారు. హనుమకొండ ఎమ్మెల్యేగా మార్తినేని ధర్మారావు విజయం సాధించారు. ధర్మరావు ప్రస్తుతం పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి అద్భుత విజయాలు సొంతం చేసుకున్న ఓరుగల్లు గడ్డ పై మరోమారు కాషాయ జెండా ఎగురవేసి సత్తా చాటేందుకు సమిష్టి కృషి చేస్తున్నారు. పార్టీ విజయావకాశాలపై బేరీజు వేసుకున్నాకే ఇక్కడ స్పెషల్ ఫోకస్ పెట్టిందని, కచ్చితంగా వరంగల్ ఎంపీ స్థానం బీజేపీ గెలిచి తీరుతుందని పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తున్న వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

బలమైన అభ్యర్థిని దింపడంలో పార్టీ సక్సెస్

దేశ వ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తుండగా.. తెలంగాణలోనూ సత్తా చాటాలని పార్టీ అగ్రనాయకత్వం మొదటి నుంచి స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందులో వరంగల్ స్థానం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. అందుకు కారణం లేకపోలేదు. బీజేపీ ఆవిర్భావం మొదట్లోనే 1984లో అప్పటి హనుమకొండ లోకసభ స్థానం గెలుచుకోవడమే ఇందుకు కారణం. ఇక్కడ బీజేపీ మూలాలు ఉన్నాయని గుర్తించిన పార్టీ ప్రముఖ నేతలు ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా తీసుకున్నారు. అందుకుగాను పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది. పాత, కొత్త తరం నేతలకు దిశా నిర్దేశం చేసింది. గెలుపు కోసం ప్రధానంగా బలమైన అభ్యర్థి అవసరమని మొదట పార్టీ గుర్తించింది. సత్తా చాటే నాయకుడి కోసం వేట మొదలుపెట్టింది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా వరంగల్ పార్లమెంటు స్థానం ఏర్పడి, ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అయింది. ప్రస్తుతం పార్టీలో ఎస్సీ సామాజిక వర్గ నేతల బలాబలాపై ఆరా తీశారు. కొందరు బలమైన నేతలు ఉన్నప్పటికి మరింత బలవంతులు అవసరమని పార్టీ ముఖ్యులు భావించారు. అందుకు తగ్గట్టుగా నేతలు ఇతర పార్టీలో ఉన్న వారిపై కూడా ఆరా తీసింది. ఇలా ఆరా తీస్తున్న క్రమంలో పార్టీ అగ్రనేతలకు ఆరూరి రమేష్ కనిపించారు. బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎంపికైన వ్యక్తి, ప్రజల్లో ఆదరణ గల అభ్యర్థిగా భావించి రమేష్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ఒకవైపు బీఆర్ఎస్ లో జరిగిన నాటకీయ పరిణామాలు, మరోవైపు బీజేపీ ఆహ్వానించడంతో ఆరూరి మరో ఆలోచన లేకుండా కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీ టికెట్ కేటాయించి బరిలోకి దింపింది. పార్టీ సూచనల మేరకు ఆరూరి ప్రచార పర్వం నిర్వహిస్తున్నారు. ఇక్కడ పరిస్థితులపై పార్టీ పెద్దలు ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూనే ఉన్నారు. ఎక్కడైన లోపాలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయంలో తగిన సూచనలు ఇస్తూ రమేష్ ను ఉత్సాహపరుస్తున్నారు.

బీజేపీ తొలి ఎంపీ జంగారెడ్డి

దక్షిణ భారతదేశంలో బీజేపీ తొలి లోకసభ సభ్యునిగా చందుపట్ల జంగారెడ్డి గెలుపొంది చరిత్ర సృష్టించారు. 1984లో హనుమకొండ లోకసభ నియోజకవర్గం నుంచి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ.నరసింహారావు పై పోటీచేసి విజయం సాధించారు. హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన జంగారెడ్డి మొదట ఉపాధ్యాయుడిగా పనిచేశారు. భారతీయ జనసంఘ్ కార్యకర్తగా కొనసాగుతూ రెండు సార్లు శాసనసభ సభ్యుడిగా గెలుపొందారు. పరకాల, శాయంపేట స్థానాల నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం హనుమకొండ లోకసభ స్థానంలో పీవీ.నరసింహారావుపై పోటీచేసి సంచలన విజయం సాధించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన పార్టీగా నిలిచిన బీజేపీ మొదటిసారి 1984 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 543 లోకసభ స్థానాల్లో పోటీ చేయగా దక్షిణ భారతదేశంలో హనుమకొండ నుంచి చందుపట్ల జంగారెడ్డి, ఉత్తర భారత దేశంలో గుజరాత్ రాష్ట్రంలోని మెహసానా నియోజకవర్గం నుంచి ఏకే.పటేల్ లోకసభలో బీజేపీ ఎంపీలుగా ప్రాతినిద్యం వహించారు. ఈ ఎన్నికల్లోనే బీజేపీ అగ్రనేతలైన వాజ్ పేయీ, అద్వాణీ వంటి నాయకులు పోటీచేసి ఓటమి పాలయ్యారు. 1984 సార్వత్రిక ఎన్నికల్లో హనుమకొండ లోకసభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న చందుపట్ల జంగారెడ్డి 2,63,762 (52.4 శాతం) ఓట్లు సాధించారు. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ నుంచి పోటీలో ఉన్న పీవీ.నరసింహారావు 209564 (41.63 శాతం) ఓట్లు మాత్రమే సొంతం చేసుకున్నారు. జంగారెడ్డి పీవీపై 54198 ఓట్ల (10.5శాతం) తేడాతో ఘన విజయం కైవసం చేసుకొని రికార్డు సృష్టించారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాతే

రైతు భరోసా నిధులు విడుదల

- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణలో రైతు భరోసా నిధుల విడుదలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాతనే ఆ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రైతు భరోసా చెల్లింపుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్.వేణు కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని పేర్కొంది. ఐదు ఎకరాలు పైబడిన రైతులకు రైతు భరోసా నిధులను ఈ నెల 6న విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును జమ చేసే ప్రక్రియ చేపట్టింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్ల నిధులను విడుదల చేసింది. తాజాగా ఈసీ ఆదేశాల నేపథ్యంలో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే ప్రక్రియ నిలిచిపోయింది. పోలింగ్ అయ్యాక రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమయ్యే అవకాశం ఉంది.

తీన్మార్ మల్లన్నకు బీ ఫాం అందిస్తున్న సీఎం

తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ బీ-ఫాం అందజేత

అక్షర దర్బార్, నల్గొండ: వరంగల్– ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం బి– ఫారం అందజేశారు. తీన్మార్ మల్లన్న ఇప్పటికే ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

కాంగ్రెస్ లో చేరిన 30 కుటుంబాలు

దుగ్గొండి, అక్షర దర్బార్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పొనకల్ నుండి 30 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు ఎర్రల్ల బాబు, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నాయకులు మట్ట రాజ.

కాంగ్రెస్ లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దొంతి

కొత్తకొండ మొగిలి, కొత్తకొండ రవివర్మ, మాదారపు కన్నయ్య, అసాల అశోక్, బంధం పల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న రాకేష్ రెడ్డి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నామినేషన్

అక్షర దర్బార్, నల్గొండ: వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. నల్గొండలో ఆయన అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేందర్ జీకి నామినేషన్ పత్రాలను అందజేశారు. రాకేష్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీశ్ రెడ్డి, పార్టీ నేత తాత మధు ఉన్నారు. కొద్ది నెలల క్రితం బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఏనుగుల రాకేష్ రెడ్డిని వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు మూడు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. రాకేష్ రెడ్డి స్వగ్రామం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని వంగపహడ్. ఆయన తరపున ప్రతిపాదకులు సోమవారం కూడా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 27న ఎన్నిక జరగనున్న వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచి కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానం నుంచి బీజేపీ తమ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది.

ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రానున్న మూడు రోజుల పాటు అకాల వర్షాలు ఉన్నాయన్న నేపథ్యంలో రైతులు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఘనపురం మండల పరిధిలోని చెల్పూర్, గొల్లపల్లి గ్రా

రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్లతో కప్పి ఉంచాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైలారం నాయకులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లాని అరుణ–తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు దూదు రమేష్, భూక్య వెంకట్ రాం, బండి భద్రయ్య, చంద్రమౌళి, మల్లయ్య, ముక్తేశ్వర్, కట్టమల్లు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ లో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర

కరెంట్ షాక్ తో యువకుడి మృతి

రుద్రారంలో ఘటన...

అక్షర దర్బార్, మల్హర్ : కరెంట్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొనిపెల్లి హరికృష్ణ (27) ట్రాక్టర్ డ్రైవర్. చిన్న కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో భాగంగా రుద్రారం ఊర చెరువు మరమ్మతు పనులను ఇటీవల చేపట్టారు. ఈ క్రమంలో చెరువు కట్ట మరమ్మతు పనుల్లో భాగంగా హరికృష్ణ ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ద్వారా నీళ్లు తరలిస్తుండగా ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. కాగా మృతుడి స్వగ్రామం కరీంనగర్ జిల్లా మారేడుపల్లి. మృతుడి తండ్రి రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా కొయ్యూర్ ఎస్సై నరేశ్ తెలిపారు.

మేడిగడ్డబ్యారేజీ సందర్శన..

పిల్లర్ల పగుళ్లను పరిశీలించిన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపట్టిన న్యాయ విచారణలో భాగంగా జ్యుడిషియల్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్రగోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలిసి మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించా రు. బ్యారేజీలోని 20వ నంబర్ పిల్లర్ మేజర్ గానూ, 19, 21వ పిల్లర్లు పాక్షికంగా కుంగిన పిల్లర్లను కమిషన్ అధికారులు, నిపుణుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యుడిషియల్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ పినాకి చంద్ర గోష్ మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ కుంగిన పిల్లర్ల పరిశీలనలో వెలుగులోకి వచ్చిన విషయాలపై ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు

బ్యారేజీని పరిశీలిస్తున్న సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జీ

తెలిపారు. కార్యక్రమంలో ఓఅండ్ఎం జనరల్ అనిల్ కుమార్, ఈఎన్సీ నాగేందర్ రావు, సీఈ సుధాకర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్, సీఈ వెంకట కృష్ణ, ఈఈ తిరుపతి రావు, ఎల్అండ్ టీ ప్రాజెక్టు మేనేజర్ రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను కాపాడుకుందాం..

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ చేతిలో తెలంగాణ ఆగం కాకూడదంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల జూనియర్ కాలేజ్ మైదానంలో వాకర్స్, కూరగాయల మార్కెట్, లేబర్ అడ్డా, బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణంలో కూరగాయల మార్కెట్ నిర్మిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మార్కెట్ కు కరెంటు సప్లై ఇవ్వడం లేదన్నారు. కరెంటు సప్లై లేక ఫ్యాన్లు నడవక వ్యాపారస్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మోసాలను నమ్మొద్దని కోరారు. అనంతరం మండలంలోని లక్ష్మీపురం, వెల్లంపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరారు.

పరకాలలో ప్రచారం చేస్తున్న చల్లా ధర్మారెడ్డి

సుధీర్ కుమార్ ను గెలిపించుకుందాం..

బీఆర్ఎస్ నేత సాయి తిరుపతిరెడ్డి

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని పరకాల మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న తెలంగాణలో పచ్చి మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, గెలిచిన ఐదు నెలల నుండి ఇప్పటివరకు ప్రజలకు ఎటువంటి న్యాయం చేయకుండా ఇంకా అబద్ధాలతో నెట్టికొస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పరకాల మున్సిపాలిటీలో బిల్లులు రాక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని కోరారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ మంగళవారం పరకాల మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శాతరాసి సనత్ కుమార్ అలియాబాద్ గ్రామంలో ప్రచారం చేశారు. గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి
- దమ్ముంటే నేనెక్కడ కబ్జా చేశానో నిరూపించాలి
- బీఆర్ఎస్ లో కొండాకు టికెట్ రాకుండా చేసింది కడియం
- దళిత దొరగా శ్రీహరికి నామకరణం
- బీజేపీని గెలిపించేందుకు ప్రజలు డిసైడ్
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

కడియం శ్రీహరి మేక వన్నె పులి

అక్షర దర్బార్, హనుమకొండ:

కడియం శ్రీహరి ఒక మేక వన్నె పులి, ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి అని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే నేను ఎక్కడ కబ్జా చేశానో నిరూపించు అంటూ కడియం శ్రీహరికి ఆయన సవాల్ విసిరారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని హనుమకొండలోని గ్రేటర్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో అరూరి రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశం మోడీయే మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటుంది.13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేస్తామని ప్రజలు డిసైడ్ అయ్యారు. బుధవారం వరంగల్ లో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన సభకు ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయగలరని చెప్పారు. ప్రజలు ఆశీర్వదిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను. కేంద్రంలో గెలిచేది మోడీ... ఇక్కడ గెలిచేది అరూరి అన్నారు.

నేను పక్కా లోకల్

కడియం శ్రీహరి చరిత్ర అందరికీ తెలియాలి. కడియం శ్రీహరి ఉపాధ్యాయుడిగా ఉండి రాజీనామా చేసిన అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు.1994లో నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి అని అడిగారు. కడియం శ్రీహరికి గతంలోనే దళిత దొర అని ప్రజలు నామకరణం చేశారు. ఆయనకు ఎలాంటి ఆస్తులు లేకుంటే ఇంద్రభవనం లాంటి ఇండ్లు ఎక్కడివి అని ప్రశ్నించారు. ఇక్కడ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య భర్త పేరు నజీరుద్దీన్... వాళ్ల స్వస్థలం గుంటూరు. నేను పక్క లోకల్. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిడ్డని అన్నారు. కడియం శ్రీహరి 20 సంవత్సరాలు మంత్రిగా ఉండి వరంగల్ జిల్లా అభివృద్ధి చెందలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. మంత్రిగా ఉండి అభివృద్ధి చెయ్యలేని వాడివి ఇప్పుడు ఎలా చేస్తావో చెప్పాలి అన్నారు.

కొండాకు టికెట్ రాకుండా...

బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కొండా సురేఖకు టిక్కెట్ రాకుండా చేసింది నువ్వు కదా. తాటికొండ రాజయ్యను అనేక ఇబ్బందులు పెట్టి లేనిపోని ఆరోపణలు అంటకట్టి ఆయన్ను రాజకీయంగా బదనం చేసింది నువ్వు కదా. నేను మూడో సారి గెలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిని అవుతాను అని నన్ను ఒడించడం కోసం కుట్రలు చేసింది నువ్వు కదా అని కడియం శ్రీహరిపై అరూరి ధ్వజమెత్తారు. స్టేషన్ ఘనపూర్ లో పీఆర్పీ నుంచి నేను పోటీ చేసినప్పుడు ఒడించడం నాపైన శ్రీహరి కుట్రలు పన్నాడు. ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఓరుగల్లులో మూడు సార్లు ప్రచారానికి వచ్చారు. రేవంత్ రెడ్డి ఇంకా ఎన్ని సార్లు వచ్చి ప్రచారం చేసిన నా గెలుపును ఆపలేరని అన్నారు.

నన్ను గెలిపిస్తే..

నన్ను గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ లో చేసే అభివృద్ధి పనులను మీ ముందు ఉంచుతున్నా. మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ చేస్తా. వరంగల్ ను ఐటీ హబ్ గా మారుస్తా. కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ పనులు పూర్తి చేయిస్తా. కాజీపేట నుంచి భూపాలపల్లికి నూతన రైల్వే లైన్ తెస్తానని రమేష్ చెప్పారు. వ్యవసాయ అనుసంధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తా. ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్దదైన ఏనుమాముల మార్కెట్ ఆధునీకరణ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు మధు, బీఆర్ లెనిన్, దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, మెండు రవీందర్, వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు..

ఎమ్మెల్సీ కవిత కస్టడీ పొడిగింపు

అక్షర దర్బార్, ఢిల్లీ: లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరో వారం రోజులు పొడిగించింది. ఈడీ కేసులో ట్రయల్ కోర్టు విధించిన జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగియటంతో కవిత అభ్యర్థన మేరకు ఆమెను మంగళవారం నేరుగా కోర్టు ముందు హాజరుపరిచారు. మరోసారి కస్టడీని పొడిగించాలన్న దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు న్యాయస్థానం, కవిత జ్యుడీషియల్ కస్టడీని మే 14 వరకు పొడిగించింది. దీంతో అప్పటివరకు ఆమె తిహార్ జైలులోనే ఉండనున్నారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను కోర్టు విచారణ సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాకుండా ప్రత్యక్షంగా ప్రవేశపెట్టేలా దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని కోరుతూ కవిత చేసిన విజ్ఞప్తిని న్యాయమూర్తి కావేరి బవేజా పరిగణనలోకి తీసుకున్నారు. ఇక మీదట కోర్టు విచారణ సమయంలో అవసరమైనప్పుడు ఆమెను నేరుగా హాజరుపరచాలని దర్యాప్తు సంస్థల అధికారులను ఆదేశించారు. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడిషియల్ రిమాండ్ మంగళవారంతో ముగుస్తుండడంతో ఆమెను ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సిబ్బంది మధ్యాహ్నం రెండు గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కె.కవితకు బెయిల్ ఇవ్వడానికి కోర్టు సోమవారం నిరాకరించిన విషయం తెలిసిందే.

ఈదురు గాలుల బీభత్సం

- పలు జిల్లాల్లో నేలకొరిగిన పంటలు
- స్తంభించిన రవాణా
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం పడింది. దీంతో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. అకస్మాత్తుగా వీచిన ఈదురుగాలులకు పెద్దపల్లి జిల్లా మంథనిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసభ టెంట్లు కూలిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్లాల్ శర్మ తన వాహనంలోనే ఉండిపోయారు. వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లు చిరిగిపోయాయి. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వగా రెండు రోజుల నుంచి వాతావరణంలో అకస్మిక మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితంగా పలు జిల్లాల్లో వర్షం కురవగా మరికొన్ని జిల్లాల్లో ఈదురు గాలులుతో కూడిన వడగండ్ల వర్షం పడింది. దీంతో పలుచోట్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో ఈదురు గాలులు, వడగండ్ల వర్షం కురిసింది. రెబల్లె గ్రామంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తున్న బొప్పాయి చెట్లు నెలకొరిగాయి. రాష్ట్రంలో గత రెండు రోజులుగా భిన్నమైన వాతావరణం నెలకొంది. ఉదయం విపరీతంగా ఎండలు సాయంత్రం అకస్మాత్తుగా ఈదురు గాలులు, వర్షాలు పడుతున్నాయి. మరికొన్నిచోట్ల పిడుగుపాట్లు సంభవిస్తున్నాయి. ఇటీవల పిడుగుపాటుకు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు.

మార్కెట్ లో తడిసిన వరి ధాన్యం

రెండు రోజుల క్రితం జనగామ జిల్లాలో పిడుగుపాటుకు గుర్రె అజయ్ అనే యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. స్టేషన్ఘన్పూర్లో వ్యవసాయ బావి వద్ద కట్టి ఉన్న కాడెద్దుపై పిడుగుపడి మృతి చెందింది. ములుగు జిల్లా ఏటూరునాగారంలోనూ ఒకరు మృతిచెందారు. వరంగల్, తదితర జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షాలకు మామిడి నేలరాలింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్కు మద్దతుగా మంథనిలో భారీ జనసభను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల కోసం భారీగా షామియానాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భారీగా ఈదురు గాలులు రావడంతో వేసిన టెంట్లు కుప్ప కూలిపోయాయి. పార్టీ నాయకులు అప్పటికే ప్రసంగాలు పూర్తి చేయగా ముఖ్యఅతిథి రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తన వాహనంలోనే ఉండిపోయారు. ఈదురు గాలుల కారణంగా భారీగా ప్రజలు వెళ్లిపోతుండగా ముఖ్యఅతిథి ప్రచార వాహనం నుంచే ప్రసంగించారు. వరంగల్, హనుమకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు వర్షం అడ్డంకిగా మారింది. రేవంత్ రాక సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చిరిగిపోయాయి.

ఆలయంలో సీఐ ప్రత్యేక పూజలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం స్వామి వారిని సీఐ నరేష్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా, సీఐ నరేష్ కుమార్ కు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా స్వాగతం పలికి సత్కరించారు.

స.హక్కు మండల సెక్రటరీగా వినయ్ కుమార్

దుగ్గొండి, అక్షర దర్బార్ : సమాచార హక్కు వికాస సమితి దుగ్గొండి మండల సెక్రటరీగా మల్లంపల్లి గ్రామానికి చెందిన వెండి వినయ్ కుమార్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.